# కాసాని గెలుపుతోనే.. కాంగ్రెస్‌కు గుణపాఠం

## బీసీ నేతకు టికెట్ ఇస్తే కాంగ్రెస్ నేతలు ఓర్వలేకపోతున్నరు

## ఐక్యంగా ఉంటే బీసీలదే రాజ్యాధికారమంటున్న బీసీ సంఘాల నేతలు




**రాజకీయ పార్టీలు** బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని బీసీ సంఘాల నేతలు మండిపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వకపోగా.. బీసీలకు టికెట్ ఇస్తే కూడా ఓర్వలేకపోతున్నదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాసాని గెలుపు కాంగ్రెస్‌కు గుణపాఠం కావాలని, బీసీలంతా ఏకమైతే చేవెళ్లలో కాసాని గెలుపు అసాధ్యం కానేకాదని నేతలు పేర్కొంటున్నారు. బీసీలకు కులహంకార పార్టీలకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో బీసీలు తమ దమ్మేంటో చూపించాల్సిన అవసరం ఉందన్నారు. ఐక్యంగా ఉంటే బీసీలదే రాజ్యాధికారమని ఘంటాపథంగా చెబుతున్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా.. బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి తీరుతామని స్పష్టం చేస్తున్నారు. బీసీలు ఐక్యంగా ఉండరు.. అన్న భావనను ఈ ఎన్నికల్లో నిరూపించాలని పిలుపునిస్తున్నారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ కల్పించిన ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బీసీల ఐక్యతపై సమాజానికి ఓ స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇద్దామంటున్నారు.

- రంగారెడ్డి, ఏప్రిల్ 18 (నమస్తే తెలంగాణ) :

### బీసీ నేతను గెలిపించుకుందాం



పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా గెలిపించుకుంటే బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీల్లో ఐక్యత లేకపోవడంతో మన హక్కుల సాధనలో వెనుకబడిపోతున్నాం. గతంలో జడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా పని చేసిన అనుభవం ఉన్న కాసాని జ్ఞానేశ్వర్‌ను పార్లమెంట్‌కు పంపితే బీసీల గొంతును పార్లమెంట్‌లో వినిపిస్తారు. చేవెళ్ల గడ్డపై బీసీ నేతకు వచ్చిన అవకాశాన్ని మనమంతా వినియోగించుకుని పార్టీలకతీతంగా కాసానిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- రాపోలు నర్సింహులు, ప్రజా చైతన్యసమితి రాష్ట్ర అధ్యక్షుడు


### కాసానిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం



ఎంపీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థిగా బరిలో నిలిచిన కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బీసీలను పట్టించుకోవడంలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో 50 శాతం సీట్లు బీసీలకు కేటాయించిన బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు ధన్యవాదాలు. చేవెళ్ల స్థానాన్ని బీసీ నేత కాసానికి కేటాయించడంపై బీసీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దమ్ముంటే కాసానిని ఎంపీగా గెలిపించుకోవాలని ఓ నాయకుడు విసిరిన సవాల్‌ను బీసీలందరూ గమనించి మన ఓట్లు మన బీసీ నేతకు వేసి భారీ మెజార్టీతో ఎంపీగా జ్ఞానేశ్వర్‌ను గెలిపిద్దాం.

- పి. అంజయ్య, బీసీ నేత, షాబాద్ మండలం

### బీసీలందరం ఏకం కావాలి



బీసీలందరం ఐక్యంగా ఉండి బీసీ గళం వినిపించాల్సిన సమయం వచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉన్నది. సమిష్టిగా కృషి చేసి మన నాయకున్ని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. కాంగ్రెస్, బీజేపీలు మాత్రం అందుకు భిన్నంగా అగ్రకులాలకు చెందిన వారికి టికెట్లు కేటాయించాయి. ఉమ్మడి రంగారెడ్డి చైర్మన్‌గా ఉన్నప్పుడు కాసాని బీసీల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. బీసీలు రాజకీయాల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాల్సిన అవసరం వచ్చింది.

- ప్రభాకర్, వికారాబాద్

### బీసీల కోసం పని చేసే నాయకుడిని గెలిపించుకోవాలి



ఎన్నో ఏండ్లుగా బీసీలు ఓటు బ్యాంకుగా మారడమే తప్పా రాజకీయాల్లో రాణించేందుకు అవకాశాలు రాలేదు. ఈసారి చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థిగా బీసీ బిడ్డ అయిన కాసాని జ్ఞానేశ్వర్‌కు అవకాశం వచ్చింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే కాసానికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. బీసీలపై కొందరు నాయకులు చిన్న చూపు చూస్తున్నారు. జనాభాలో బీసీల సంఖ్య ఎక్కువగా ఉన్నది.

- మల్లేశ్‌యాదవ్, మదన్‌పల్లి, వికారాబాద్

### మన ఓట్లు మనమే వేసుకుందాం



ఇంత కాలం బీసీలను ఓట్లు కాసే చెట్లుగా మల్చుకున్నారు. బీసీల్లో చైతన్యం వచ్చింది. మన ఓట్లు మనమే వేసుకుందాం. బీసీ నాయకుడైన కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకొని తీరుతాం. బీసీల కులాల ఐక్యత కోసం సంవత్సరాల తరబడి పోరాటం చేసిన నేత కాసాని. అలాంటి వ్యక్తి ఏ పార్టీ నుంచి చేవెళ్ల ఎంపీ బరిలో ఉన్నాడనేది ముఖ్యం కాదు. బీసీ నేతగా గెలిపించుకునే బాధ్యత ప్రతి బీసీ బిడ్డపై ఉంది. బీసీని గెలిపించుకొని బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం.

- చిన్నపాక విఘ్నేశ్వర్‌యాదవ్, బడంగ్‌పేట

### బీసీలు ఐక్యం కావాల్సిన సమయం ఆసన్నమైంది



అధికారం సాధించుకోవడానికి బీసీలు ఐక్యం కావాల్సిన సమయం ఆసన్నమైంది. చీలికలు పేలికలుగా బీసీలు విడిపోయి ఉంటే బీసీలకు ఎప్పుడూ అధికారం రాదు. అధికారంలోకి రావాలంటే చేవెళ్ల పార్లమెంట్ నుంచి ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవాలి. బీసీలు అమ్ముడు పోతారని, బీసీల్లో ఐక్యతలేదని, వారు ఎప్పుడూ ఒక్కటిగా ఉండలేరన్న వాదనకు తెరపడాలంటే కాసానిని గెలిపించుకుందాం. 93 బీసీల కులాల ఐక్య వేదిక అధ్యక్షులుగా జ్ఞానేశ్వర్ ఎంతో సేవ చేశారు.

- ఆంజనేయులు, రజక సంఘం నాయకుడు, బడంగ్‌పేట

### మా సత్తాను చాటుతాం



బీసీలలో ఐక్యతపై కాంగ్రెస్ పార్టీ నేత వ్యాఖ్యలు ఏమాత్రం సరికాదు. రాజ్యాధికారం కోసం ఈ ఎన్నికల్లో బీసీల ఐక్యతను చాటుతాం. మా శక్తేంటో నిరూపిస్తాం. ఇప్పటికే బీసీలను ఓటు బ్యాంకు రాజకీయాలకు ఆయా రాజకీయ పక్షాలు వాడుతున్నాయి. చేవెళ్ల పార్లమెంటు స్థానాన్ని మాజీ సీఎం కేసీఆర్ బీసీ వర్గానికి చెందిన కాసానికి ఇవ్వడం ద్వారా ఆ పార్టీ తమ చిత్తశుద్ధిని చాటుకున్నది. అందరం కలిసికట్టుగా బీసీ అభ్యర్థిని గెలిపించుకుని మా ఐక్యతను సమాజానికి చాటుతాం.

- కోట కుమార్‌యాదవ్, యాదవ సంఘం నేత, మియాపూర్

### పార్టీలకతీతంగా ఒక్కటవుతాం



పార్లమెంటు ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీలమంతా ఒక్కటవుతాం. చేవెళ్ల నియోజకవర్గంలో బీసీ వర్గానికి చెందిన అభ్యర్థి కాసానిని ముక్తకంఠంతో ఒక్కటై అధిక మెజార్టీతో గెలిపించుకుంటాం. దీంతో కాంగ్రెస్ నేత వ్యాఖ్యలను మా ఐక్యతతో తప్పని నిరూపిస్తాం. బీసీ వర్గాలంతా ఇప్పటికైనా ఆయా రాజకీయ పక్షాలు ఓట్ల జిమ్మిక్కులను గుర్తించాలి. బీసీల కోసం పాటుపడే పార్టీలను, నేతలను గుర్తించి వారికి అండగా నిలవాలి. బీసీలంతా ఐక్యమైనపుడే మరింత మందికి ముమ్ముందూ అవకాశాలు వస్తాయి.

- వేముల రాజుసాగర్, ఉప్పరి సంఘం నేత, మియాపూర్

### కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా చేవెళ్ల నియోజకవర్గం నుంచి బీసీ ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. కొన్నేండ్ల నుంచి రాజకీయపరంగా బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారు. అలాంటి రాజకీయ నాయకులకు కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుతో గుణపాఠం నేర్పుతాం. బీసీల ఐక్యతను చాటితీరుతాం. పార్లమెంట్‌లో బీసీల తరపున గొంతు అయ్యే అవకాశాన్ని కాసానికి ఇవ్వాలి.

- తలారి వీరప్ప, గాజీపూర్, పెద్దేముల్


### బీసీలంతా ఏకం కావాలి



బీసీలందరం ఏకతాటిపైకి వచ్చి రానున్న ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం. అప్పుడే బీసీల ఐక్యత సమాజానికి చాటినట్లు అవుతుంది. ఇలాంటి అవకాశం మళ్లీ రాదు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ వర్గానికి పెద్దపీట వేసి బీసీలపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. బీసీల సత్తాను చాటేందుకు ప్రతి బీసీ బిడ్డ ఓ సైనికుడై బీసీ నాయకుడి గెలుపునకు కృషి చేయాలి.

- కె.లాలూయాదవ్, గాజీపూర్, పెద్దేముల్

### బీసీ నాయకుడికి పట్టం కడుతాం



చేవెళ్ల గడ్డపై ఎంపీ ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి పట్టం కడుతాం. సంవత్సరాల నుంచి బీసీలకు బీఆర్‌ఎస్ పార్టీ అవకాశం ఇచ్చింది. బీసీల జనాభాలో బీసీలే ఎక్కువగా ఉన్నా బీసీలకు రావాల్సిన పథకాలు ప్రభుత్వాలు అందించడంలేదు. కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషిచేస్తాం. బీసీలతోనే అభివృద్ధి సాధ్యమవుతుంది.

- నర్సింహ, లింగంపల్లి, కులకచర్ల

### పార్లమెంటులో బీసీల గళం విప్పాలంటే..



పార్లమెంటులో బీసీల గళం విప్పేందుకు బీసీల నుంచే ఎంపీగా పార్లమెంటుకు పంపించాలి. చేవెళ్ల నుంచి చాలా సంవత్సరాల తరువాత బీసీ నేతకు అవకాశం వచ్చింది. దీన్ని బీసీలందరం ఐక్యంతో ఉండి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం. చేవెళ్ల గడ్డపై బీసీ అభ్యర్థికి పట్టం కట్టేందుకు ప్రతి బీసీ ముందుకు రావాలి.

- బోయిని మొగులయ్య, అంతారం, కులకచర్ల

### సర్ చెప్పినవారికే మా ఓటు



రాష్ట్రాన్ని సాధించారు. నీళ్లు తెచ్చారు. అందుకే కేసీఆర్ సర్ చెప్పినవారికే మా ఓటేస్తాం. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్‌కే మా ఓటు. కొందరికి అర్థంకాక మోసపోయి కాంగ్రెస్‌కు ఓటు వేశారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులను ఏ మాత్రం పట్టించుకోవడంలేదు. ఐదు నెలలైనప్పటికీ మాయ మాటలే చెబుతున్నారు. మాలాంటి పేదవారికి ఇప్పటికీ ఎలాంటి సహాయం చేయలేదు.

- రామనర్సయ్య, అడ్డా కూలీ, సులేమాన్‌నగర్, రాజేంద్రనగర్

### ఇప్పటికీ ఎలాంటి పథకాలందలేదు



కాంగ్రెస్ పాలనలో ఇప్పటికీ సామాన్యులకు ఎలాంటి పథకాలందలేదు. గ్యాస్ సిలిండర్ ధర రూ.500 చేస్తామన్నారు. అమలులోకి రాలేదు. మాయ మాటలు చెప్పే నేతలను ఎప్పటికీ నమ్మలేము. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే షాదీముబారక్ లబ్ధిపొందాం. సులేమాన్‌నగర్ కాలనీలో తాగునీటి సమస్య గత ఎనిమిదేండ్లో ఎప్పుడూ లేకుండేది. ఇప్పుడు మళ్లీ నీటి కష్టాలు వచ్చేశాయి. కాసానికే ఓటు వేస్తాం.

- షేక్ ఇస్మాయిల్, సులేమాన్‌నగర్, రాజేంద్రనగర్

# పంటలు ఎండుతున్నా పట్టించుకోని ప్రభుత్వం



మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జ్యోతి పాండు

కందుకూరు. ఏప్రిల్ 18 : పంటలు ఎండుతున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎంపీటీసీలు మండిపడ్డారు. గురువారం మండల పరిషత్ సమావేశపు హాలులో ఎంపీపీ మంద జ్యోతి పాండు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీలు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, కాకి రాములు మాట్లాడారు. భూగర్భజలాలు అడుగంటి పోవడంతో బోర్లలో నీటి మట్టం తగ్గి పంటలు ఎండుతున్నాయని దీంతో స్టాటర్లు కాలి పోతున్నాయని అన్నారు. వ్యవసాయానికి 18 గంటలు. గృహ అవసరాలకు 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏఈ రమేశ్‌గౌడ్ తెలిపారు. వ్యవసాయ అధికారులు గ్రామాల వారీగా పర్యటించి పంట నష్టం వివరాలను సేకరించి నివేదిక ఇవ్వాలని ఎంపీడీఓ సరిత పేర్కొన్నారు. ప్రసవం సమయంలో కేసీఆర్ కిట్లు ఇస్తున్నారా.. అమ్మాయి పుడితే రూ. 13వేలు, అబ్బాయి జన్మిస్తే రూ.12వేలు ఇస్తున్నారా అని ప్రశ్నించారు. పంచాయతీ సిబ్బందికి వేతనాలను ఇవ్వాలని జాప్యం చేయకూడదని ఎంపీడీఓ సరిత తెలిపారు. తాగునీటి పై జరిగిన చర్చలో సభ్యులు రాజశేఖర్‌రెడ్డి, ఇందిరమ్మ దేవేందర్, రాములు, యాదయ్య, ఎల్లారెడ్డి, పద్మ పాడు, సురేశ్, మల్లేశ్ మాట్లాడారు. గ్రామాల్లో తాగు నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించుకుంటున్నారని తెలిపారు. తాగునీటి పై ఎలాంటి ఆందోళన వద్దని మిషన్ భగీరథ నీటిని సరఫరా చేస్తున్నట్లు డీఈఈ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ సీజ్

వనస్థలిపురం, ఏప్రిల్ 18 : అక్రమంగా నడుస్తున్న వాటర్ ప్లాంట్‌ను రెవెన్యూ అధికారులు గురువారం సీజ్ చేశారు. హస్తినాపురం డివిజన్ శ్రీరమణ కాలనీలో కొంత కాలంగా అనుమతులు లేకుండా వాటర్ ప్లాంట్ నడుస్తోంది. అక్కడ ఉన్న బోర్ ద్వారా లక్షల లీటర్ల నీటిని తోడి ఫిల్టర్ చేసి అమ్ముతున్నారు. కాగా ఇటీవల కాలనీలో బోర్లు ఎండిపోవడం, నీటి సమస్యలు తలెత్తడంతో కాలనీవాసులు సరూర్‌నగర్ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ప్లాంటును పరిశీలించిన అధికారులు కాలనీ సంక్షేమ సంఘం నాయకుల సమక్షంలో ప్లాంట్‌ను సీజ్ చేశారు.

## తల్లీకొడుకు అదృశ్యం



కవిత ప్రమణి

పహాడీషరీఫ్, ఏప్రిల్ 18 : కొడుకుతో సహా తల్లి అదృశ్యమైన ఘటన పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బాలాపూర్ మండలం శ్రీరాంకాలనీకి చెందిన కవిత ప్రమణి కుమారుడితో కలసి పని కోసం బయటికి వెళ్లి తిరిగి రాలేదు. భర్త ప్రహ్లాద్ ప్రమణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బీజేపీని గద్దె దింపాలి

కందుకూరు. ఏప్రిల్ 18 : జోడో అభియాన్ చేవెళ్ల పార్లమెంట్ కమిటీ సభ్యులు గురువారం చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని కలిశారు. రంగారెడ్డి జిల్లా మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డితో కలిసి డీబీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గండు నర్సింహ, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహులు తదితరులు లౌకిక వాదం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని కోరుతూ ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ హక్కులను అందించిన రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రకటించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బీజేపీ కుట్రలు గుర్తించి బీజేపీ గద్దెదింపాలని కోరారు. తిరుపతి. జంగయ్య పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

ఆర్కేపురం, ఏప్రిల్ 18 : చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి విజయానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళనం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పున్న గణేశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజాముద్దీన్, శారద, లింగస్వామిగౌడ్, ఎల్లయ్య, జ్ఞానేశ్వర్‌యాదవ్, ఎస్.కె. మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్‌పై దాడి

సైదాబాద్, ఏప్రిల్ 18 : ఫోన్‌లో దూషించడంతో కక్ష పెంచుకొన్న ముగ్గురు వ్యక్తులు రౌడీ షీటర్‌పై కత్తితో దాడిచేసిన సంఘటన గురువారం సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై శివ శంకర్ కథనం ప్రకారం... సైదాబాద్ చౌరస్తాలో నివసించే మహ్మద్ నసీరుద్దీన్ రౌడీ షీటర్. షాహిన్‌నగర్‌కు తన స్నేహితుడి కుమారుడు మున్నా స్థానికంగా ఫైనాన్స్ వ్యాపారి వద్ద పనిచేస్తున్నాడు. అయితే తనకు మున్నా తరుచూ ఫోన్ చేస్తూ, తాను పనిచేసే ఫైనాన్స్ ఆఫీస్ చేసిన వాహనాల యజమానులను బెదిరించాలని అడుగుతున్నాడు. అయితే తాను అలాంటి పనులను చేయనని మహ్మద్ నసీరుద్దీన్ మున్నాకు చెప్పాడు. ఇదే విషయంపై మళ్లీ ఫోన్ చేయటంతో కట్ చేయటంతో తనపై కోపం పెంచుకొన్న మున్నా అతడి స్నేహితులు ఆసిఫ్, సదుతో కలిసి నసీరొద్దీన్‌పై కత్తితో దాడిచేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఎస్సై శివ శంకర్ దర్యాప్తు చేస్తున్నారు.

# 23న హనుమాన్ శోభాయాత్ర



హనుమాన్ జయంతి శోభాయాత్రను జయప్రదం చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. గురువారం శోభాయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 23న సాయంత్రం 4గంటలకు పెద్ద ఎత్తున శోభాయాత్ర చేపడుతున్నామన్నారు. వనస్థలిపురం గురుద్వార్ రోడ్‌లోని రామాలయం వద్ద యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు.

–వనస్థలిపురం, ఏప్రిల్ 18 :

# వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి

వనస్థలిపురం, ఏప్రిల్ 18 : వినికిడి సమస్య ఉన్నవారి కోసం వినికిడి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు హియర్ వెల్ స్పీచ్ సంస్థ నిర్వాహకురాలు డాక్టర్ శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. వనస్థలిపురం డబుల్ రోడ్డులోని తమ సంస్థ సెంటర్‌లో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వినికిడి సమస్య ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 19 నుంచి 20వ తేదీ వరకు రెండురోజులు శిబిరం కొనసాగుతుందన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7 వరకు సంప్రదించవచ్చని సూచించారు. శిబిరంలో ఉచితంగా వైద్యం చేయడంతోపాటు, మందులు అందజేస్తామన్నారు. అధునాతన వినికిడి పరికరాలను సబ్సిడీపై అందజేయడం జరుగుతుందన్నారు. వనస్థలిపురం పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9703235513, 8919 027366 నంబర్లలో సంప్రదించాలని కోరారు.






# ర్యాంపుల కూల్చివేతలపై ఆందోళన



ఆందోళన చేస్తున్న బాలాజీనగర్ కాలనీవాసులు

సైదాబాద్, ఏప్రిల్ 18 : సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా ఏకపక్షంగా చేపట్టిన ర్యాంపుల కూల్చివేతలను వెంటనే నిలిపివేయాలంటూ గురువారం ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్ కాలనీవాసులు ఆందోళన చేపట్టారు. కాలనీలో రోడ్డు విస్తరణ పనుల్లో ఇండ్ల ముందు ఉన్న ర్యాంపుల తొలంగిపు కొంతమందికి లాభం చేకూర్చేలా కాంట్రాక్టర్ వ్యవహరిస్తున్నాడని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి యజమానులకు సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా ఇండ్ల ఎదుట ర్యాంపులను కూల్చివేయటాన్ని వ్యతిరేకించారు. రోడ్డుకు రెండు ఇరువైపులా సమానంగా విస్తరణ పనులు చేయకుండా, నచ్చిన విధంగా పనులు చేస్తున్న కాంట్రాక్టర్ పనితీరుపై స్థానిక కార్పొరేటర్ శ్వేతమధుకర్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌పై కమిషనర్‌కు, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తామని కాలనీవాసులు నరేందర్ యాదవ్, కరుణాకర్‌రెడ్డి, దిలీప్, ప్రతాప్, బాబూలాల్, శేఖర్ రెడ్డి, సురేంద్రరావు పేర్కొన్నారు.

# గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి

మన్సూరాబాద్, ఏప్రిల్ 18: కష్టపడి పని చేసే వారికి కాంగ్రెస్ పార్టీలో తగిన ప్రాముఖ్యత లభిస్తుందని రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు ముందుకు సాగాలని మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికి మద్దతుగా గురువారం నాగోల్ డివిజన్ పరిధి బండ్లగూడలోని అనంతుల రాంరెడ్డిగార్డెన్‌లో హయత్‌నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్ల పరిధికి చెందిన కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆమె హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, లింగోజిగూడెం కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, మిద్దెల జితేందర్, గజ్జి భాస్కర్‌యాదవ్, పోచబోయిన ఈశ్వరమ్మయాదవ్, సామ రమణారెడ్డి, మంజులా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలుకు కృషి

కందుకూరు. ఏప్రిల్ 18 : రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకు కృషి చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు.మండల పరిధిలోని నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ కమిటీ సభ్యులు గురువారం ఆయనను కలిశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎంపీ ఎన్నికల్లో రంజిత్‌రెడ్డి విజయం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు బొర్ర సురేశ్, మాజీ వార్డు మెంబర్ ఎగిరిశెట్టి నర్సింహ, భాస్కర్, జగన్, బాలయ్య, బాబు, సంజీవరెడ్డి, ఆరోగ్యరెడ్డి, పుణ్యమూర్తి, శ్రీశైలం, సుధాకర్, ప్రశాంత్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

The general public is hereby informed that, my client Sri Kunchala Raju, S/o. K.Mallesham, aged about 41 years, Occ: Business, R/o: 1-5-797, New Maruthi Nagar, Kothapet, Hyderabad, is going to purchase the property of open Plot No.53, in Sy No's.93, 94, 97, 99 & 100 parts admeasuring 337 Sq Yards or 281 Sq meters situated at Goud's Colony, New Maruthi Nagar, Kothapet Village, Uppal Mandal, M.M.District, which is bounded by North: 25'0 Wide Road, South: Plot No.43, East: 20' Wide Road, West: Plot No.52, from its original owner and peaceful possessor namely Sri Suru Raghu Rama S/o. Pakeera. It is informed to the general public that, if anyone having interest, claim and objection over the above mentioned property, such person shall contact my client or his counsel below mentioned address within 10 (Ten) days with all concerned documents, otherwise my client can take further steps in purchasing the said property through registered sale deed or deeds and later any objections, claims and interest should not be accepted and also having no weight or value on the above mentioned property and my client is not responsible for such alleged claims.

**Sd/- Kuppam Naga Prasad,**
ADVOCATE & ASSOCIATES,
O/o: Plot No.7 N/P, 11-11-189,
Road No.2, Sowbhagyapuram Colony,
Kothapet, Hyderabad-500102
Cell No. 9866750710